# "ద్వాదశి యోగం"

— శ్రీమతి ఓలేటి శకుంతలాదేవి

"ప్రొటెక్ట్" అనే కేకతో ప్రతిమ లేచింది పుస్తకం మడిచి

అది శుభలేఖ.

"ఎవరిది చెప్మా ఈ వివాహం" అనుకుంటూ తెరిచింది.

పైన శివపార్వతి నృత్యం బొమ్మ ఎంతో అందంగా ఉంది.

లోపల వధువు ఉమ B.S.C. వరుడు శంకర్ M B.B.S. అని వుంది

"అరె ఉమకి పెండ్లా! అంత తొందరగా ఎలా నిశ్చయమైందబ్బా" అనుకుంది.

ఎలాగైనా పెళ్ళికి వెళ్ళితీరాలని నిర్ణయించుకుంది ప్రతిమ.

"అమ్మా... ఉమ పెళ్ళిటే... రేపు రాత్రికే లగ్నం... ఈరోజు బయలుదేరిపోవా..." అంది ప్రతిమ.

యివాళ ఎలా వెళతావే... యింకా నాన్నగారు ఆఫీసునుండి యింటికే రాలేదు అదీగాక ఈరోజు ద్వాదశి కూడానూ... ద్వాదశీదగ్ధ యోగం అంటారు"

అంది వాళ్ళమ్మ.

"నేనొక్కర్తినే కాదే యింకా లలితా సావిత్రి ఉన్నారుగా" అంది ప్రతిమ.

"సర్లే... ముగ్గురు కూడామా— అసలేవద్దు పెళ్ళయిన తరువాత మరి కలుసుకోలేరా ఏంటి?

అంతగా వెళ్ళాలనిఉంటే రేపుబయలుదేరి వెళ్ళండి"

"పండగ వెళ్ళిన పాచి నాడన్నట్లు— -పెళ్ళయినతర్వాత ఎందుకూ వెళ్ళడం!" అంటూ మూతి ముడిచింది ప్రతిమ.

"మరి ఎలాగే! బొత్తిగా ద్వాదశి పూటా ఎల్లాగే" అంది మళ్ళీ"

"నీకన్నీ యిలాంటి బాధస్తాలేపో-" అంటూ గునిసింది.

యింతట్లో ప్రతిమా వాళ్ళ నాన్నగారు వచ్చేరు.

'ఈ రోజు పెందరాళే వచ్చారేం' నాన్నగారూ అంది ప్రతిమ.

ఏం లేదమ్మా... ఈరోజు బాగా ఆకలేస్తోంది మధ్యాహ్నం టిఫిన తినిపోబా మనివచ్చా... కొంచెం ఏదైనా తయారు చేద్దూ అన్నారాయన.

ఓ... అంటూ చిటికలో ఉప్మా తయారుచేసిపెట్టింది.

తింటూఉంటె చెప్పింది ప్రతిమ రాజమండ్రి వెళ్ళాలని

ఓ...అలాగే వెళ్ళమ్మా— యింకా ఎవరైనా తోడువస్తున్నారా అన్నారాయన.

వస్తారునాన్నా... వాళ్ళు కూడా ఈపాటికి తయారుగానేఉంటారు మేం ముగ్గురం కలిసి వెళ్తాం.

ఓ కె. అంటూ నాన్నగారు యిచ్చిన డబ్బుపర్సు వేసి గర్వంగా అమ్మవంక చూచింది.

బాగుంది ముద్దులకూతురు మురిపెం ...పెళ్ళిడు పిల్లని పెళ్లికి వంటరిగా పంపించటం— పైగా పెళ్ళి చెయ్యాలన్న బాధ్యత పిసరంతైనా లేకుండా దానికి మద్దత్తు యిస్తున్నారు అంది అమ్మ.

పోనీలేవే... అమాత్రం అదే చూసుకుంటుంది మొగణ్ణి అంటూ ఆఫీసుకి ఉడాయించేరు నాన్న.

సరే... వెళ్ళనగానే యింటికి తిరిగి రాబుద్దిగా, రైల్లో జాగ్రత్త... దిక్కులు చూడకుండానడు ఎక్కడికైనా వెళ్ళేటప్పుడు అని హెచ్చరించి పంపింది ప్రతిమా వాళ్ళమ్మ.

గబగబా బట్టలు సర్దుకొని స్నేహితురాళ్ళ యింటికి వెళ్ళింది వాళ్ళిద్దరూ వివాహితులే అయినా ఉమ స్నేహం చేత వాళ్లు కూడా ప్రతిమతో బయలుదేరారు. ఆనందంగా రైలెక్కారు అందరూ.

ఈ శంకరం ఎం బి బి ఎస్. గారు ఎల్లాతట స్థపడారబ్బా!

ఈ ఉమ గడుసుదే... కలవుల్లో నిర్ణయంమైనట్లుందిఅంది ప్రతిమ రైలో.

కల్యాణం వచ్చినా కక్కు వచ్చినా ఆగదంటారు... యిదే అంది సావిత్రి.

ఆ— మరి జరగనట్లు నా పెళ్ళి చూపులూ— నిర్ణయం— పెండ్లి అన్నీ కలిసి వారం రోజుల్లో జరిగిపోలేదూ— ఏదో తెలిసిన సంబంధం అయివుంటుంది తొందరగా పెళ్లి చేసేస్తున్నారు" అంది లలిత తన పెండ్లి జ్ఞప్తికి తెచ్చుకుంటూ.

★ ★ ★

[తరువాయి 16 వ పుటలో]

# "ద్వాదశి యోగం"

(8వ పుట నుండి)

పెండ్లి బాగా జరిగిపోయింది. మూడు నిద్రల్లు కూడా అయిపోయాయి. కానీ ప్రతిమకి ఉమ పెండ్లి ఎలా కుదిరిందా అనే సందేహం ఉండిపోయింది

ఉమా... ఉమా— కాస్త మీ అయన్ని వదిలిపెట్టి కాస్త మమ్మల్ని కటాక్షించు... అంటూ కూర్చోబెట్టింది ఉమని.

ఏమిటే నీగొడవ... కటాక్షించాం—వరం అడగండి.

అంది నవ్వుతూ...

అది సరే కానీ మాకు శుభలేఖలు అంత లేటుగా ఎందుకు పంపించేవ్? రేపు పెండ్లనగా ఈరోజు పంపేవు మేం అసలు రావాలనేనా నీ ఉద్దేశ్యం అంది కోపంగా ప్రతిమ

కావాలనే నేను అలా పంపేను మువ్వెంత గాఢంగా స్నేహితురాలిదో పరీక్ష చేద్దామని అంది నవ్వుతూ.

ఏడిసినట్లే ఉంది. నువ్వూ— నీ ఎక్స్‌పరిమెంట్సూనూ... ఆ శుభలేఖ మాకు ద్వాదశినాడు చేరింది మా అమ్మ ఒకటే గోల పెళ్ళికి ఆరోజు పోవద్దనీ, మర్నాడు వెళ్ళమనీ అంది ప్రతిమ ఉమనడ్డిమీద ఒకటిచరుస్తూ.

అక్కడే ఉంది కిటుకు అంది ఉమ

ఏమిటో ఆ కిటుకు అన్నారు లలితా సావిత్రీనూ.

అదంతా ఒకకథలే అందినవ్వుకుంటూ సిగ్గుగా

ఏమిటోయ్ సిగ్గుల పెళ్ళికూతురా... ఆ మిస్టరీ ఏమిటో చెప్పేసి, సిగ్గుపడుతూ మీవారి దగ్గరకూర్చో, అసలా వైద్యశిఖామణిగార్ని ఎలాపట్టేవు...

ఎవరాడాక్టరు... ఏమా కథ— అంటూ ఫోజుపెట్టి కూర్చుంది ఉమ.

మానాన్నగారు రిటైరు అయిపోయిన తర్వాత జమీందార్లదగ్గర పనుబద్దార్లూ కాణదార్లూ అంటారే ఆ పన్లేవో చేసేవారు అడవులూ, గగ్గరా, పల్లెటూళ్ళలోనూ, సాహసకార్యాలూ చెయ్యడమంటే మా నాన్నగార్కి చాలా సరదాలే. నా చదువూ— అన్నయ్య చదువూ అయిపోయిందని రాజమండ్రి వచ్చేశాం కదా అందరమూనూ... అప్పుడు నాన్నగార్కి మళ్ళీ పనిచెయ్యమని ఓమూరుమూల ప్రదేశంలో వేసారు జమీందార్లు, భద్రాచలం దగ్గర మోటు అనే స్థలంట అది అక్కడంతా అడవిట. అందరూ ఆడదికులు, యింకా అలాంటివాళ్ళే ఎక్కువట ఆ వూర్లో అంచేత నాన్నగారు ఒట్టలనీ సర్దుకుంటున్నారు ప్రయాణానికి సాయంగా అంటెవంటని మానాయినమ్మని తోడు తీసికెళ్తున్నారు బావుంటే అందర్నీ తీసుకెళ్తానన్నారు కానీ శలవలు ఎంజాయ్ చెయ్యాలని నాకు మహోయిదిగా ఉంది

అమ్మా నేనూ వెళ్తా నాన్నగారితో అన్నా

అప్పుడే మొదలైంది బేరం— నువ్వెందుకూ.

అక్కడేంవోస్తుంది సీకూ అందిఅమ్మ.

అదంతా ఆ పని కదులేఅమ్మా— చక్కగా వోటలూ, అనీ సరదాగా చూడచ్చు. గుట్టమీద కూర్చొని ప్రకృతిదృశ్యాలు చూస్తూంటే—

చూస్తూంటే ఏదైనా పులేనా సింహమేనా వస్తుందిట, అప్పుడు ఈవిడ కెవ్వుమని అరచి పడిపోతుందిట— అప్పుడు హాఠాత్తుగా మన సినిమాలో లాగా ఒక వీరుడు వచ్చి దాన్ని చీల్చి చెండాడి దీన్ని పెళ్ళి చేసుకుంటాడుట అన్నాడు అన్నయ్య నవ్వుతూ.

అ— గొప్పేలే— మా పెద్ద కనిపెట్టేవు అన్నా నేను.

ఏమో— ఏద అలాగైనా నీ పెళ్ళి కుదిరిపోతే అదృష్టమే అన్నారునాన్న.

బావుంది మీవరస ముగ్గురూబయలుదేరులేటట అందిఅమ్మ

పోనీ నేనూ వెళ్తే నలుగురవుతాము కదా అన్నాడు చిన్నతమ్ముడుఆశగా.

ఛోరా... వెధవా నువ్వూ బయలుదేరుతావు అంటూ విసుక్కుంది అమ్మ

అయినా మీ బాధ స్తంమరీనూ— ఈ ద్వాదశిపూటా ముగ్గురూ బయలుదేరడమేమిటీ— మీ పట్టువల మీద కానీ చెబితే వినరు గోల అంది నాన్నగారి వేపు చూస్తూ అమ్మనురలా.

''మరేం మునిగిపోలేదులే నువ్వూ సర్దుకోటమా"

అన్నారు నాన్నగారు.

అమ్మ చేసిపోయింది.

అది శీతాకాలం మంచు బాగా కురుస్తోంది తెల్లవారుఝామున. చలిచలిగా ఉంది

నాయనమ్మా, నేనూ, నాన్నగారు బండెక్కుతగాంటే మరో మారు అమ్మ హెచ్చరించింది 'జాగ్రత్త' అని.

"అమ్మాయ్ ఉమా బాగా లోపలి రావే తల్లీ...చలి వణికిం చెస్తోంది' అంది నాయనమ్మ ఒణుకుతూ.

[తరువాయి 21 వ పుటలో]

# "ద్వాదశీ యోగం"

(1వ పుట నుండి)

ఏదో ఆలోచిస్తూ అందమైన ప్రకృతి చూస్తున్న నాకు నాయినమ్మ మాటలు నామూడ్సు చెడగొట్టేయి

ఈ ముసలోళ్ళలో బయలుదేరుతే ఋద్దేగోల

ఏదీ ఆలోచించుకోనివ్వరు అని విసుక్కున్నా

కానీ వెంటనే చలికి ఒళ్ళంతా గగుర్పొడిచింది

అబ్బ చలేస్తోంది అన్నా.

నే చెబితే విన్నావు కాదే పిల్లా... ఏవో నైలానులూ... టెర్లీనులూ... టెర్లీనులూ అంటూ పల్చని చీర చుట్టబెట్టుకుంటివాయె — చక్కగా ఓ నేతచీర కట్టుకు రాపోలా — చూడు అలా వణికి పోతున్నావో అంటూ తను కప్పుకున్న శాలువా యిచ్చింది

మాట్లాడకుండా స్టయిలుగా కప్పేసుకున్నా

లాంఛీ రేవుకి వచ్చింది.

బయలుదేరే వేళకి తెలతెల వారుతోంది

గోదారిలో స్నానాలు చేస్తున్నారందరూ.

అప్పుడే ఉదయించే సూర్యుడు వెచ్చదనాన్ని యిస్తున్నాడు.

అబ్బ చలేస్తూంటే ఎలా స్నానాలు చేస్తున్నారో అనుకున్నా ఎదురుగా దేవాలయంలో గంటలు మ్రోగుతున్నాయి, మెల్లిగా సామాన్లనీ లాంఛీలోకి వేయించేరు నాన్నగారు నాయినమ్మని లాంఛీలోకి కూర్చోబెట్టడానికి తీసుకెళుతున్నారు ఒడ్డుమీంచి లాంఛీలోకి వెళ్ళడానికి చిన్నచెక్క లా టరివేసారు. నేను గోదారిఅందాన్ని తిలకిస్తూ చెక్కమీంచి లాంఛీలోకి వెళ్ళుతున్నాను పరధ్యాన్యంగా అసలే చలినుంచి గాభరాగా ఉంది నాకు చెక్క తడితడిగా ఉంది కాలు జర్రున జారింది జారేటప్పటికి ఏమయిందో తెలీదు కానీ తెలివివచ్చేటప్పటికి బలిష్టమైన రెండు చేతులు నన్ను పొదివి పట్టుకున్నాయి అబ్బ ఎంత హాయిగా ఉంది అనుకున్నా.

కానీ యింతలో తమాయించుకొని ఆ శరీరాన్ని దూరంచేసాను.

కాస్త జాగ్రత్తగా నడవాలి— మిస్... అయినా ఈజారుడులో హైహీల్సేమిటి అన్నాడు నవ్వుతూ...

మిమ్మల్నేం సహాయం చెయ్యమన్నారా... పెద్దపిండలా

లాపోతే గోదారిలో పడరూ అన్నాడు మళ్ళీ చల్లగా నవ్వుతూ కొంటెగా

అప్పుడు మరీ కష్టంఅనా మీలాంటి వాళ్ళకి అంది కోపంగా

కాదూ... మరి... చూడండి నా బట్టలు యింత తెల్లగా ఉన్నాయి కదా ... మురికి అయిపోవూ అన్నారాయన ఒక్కసారి అతనిబట్టలుచూసా... సర్ఫ్ తో ఉతికిన బట్టలూ, ప్రకాశవంతంగా ఉన్నాయి టినోపాల్ ఎజంటులా ఉన్నారాయన

యింతలో నాన్నగారు వచ్చేరు.

మమ్మల్నిద్దర్నీ చూసారు.

రా ఉమా లోపలికి అంటూ చెయ్యి అందిచ్చారు.

నా వెనుకనే ఆయనకూడావచ్చారు

ఈయన కూడా వెంటే ఉండాలా ఖర్మ అనుకున్నా.

నేనూ, నాయినమ్మ కిటికీ దగ్గర కూర్చున్నాం

నాన్నగారూ ఆయన ఖబుర్లలోకి దిగేరు

నాన్నగారు ఖబుర్లు మొదలెడితే అవతలివాని ఎడ్రస్సు సొంతం తెలుసుకుంటే కానీ విడిచిపెట్టరు

వాళ్ళింటి పేరు భోలావారుట ఆ అబ్బాయి పేరుశంకరుడు

భాగుంది భోలాశంకరుడు లాగే ఉన్నాడు అనుకున్నా, కానీ మాటలు బోలా అయినా వృత్తి వైద్యంట అంటె డాక్టరుగారన్నమాట నాన్నగారూ ఆయన చాలా హుషారుగా మాట్లాడేసుకుంటున్నారు

యింతలో నాయనమ్మ అయ్యో అయ్యో నా రుద్రాక్షమాల గోదారిపాలయ్యిందిరా అబ్బాయ్ అంటూ కేకలు పెట్టింది

గోదారి తల్లికి వంగి దండం పెడుతూంటే తెగిపోయిందని ఒకటే గోలమా నాయనమ్మ.

అంతేకాదు నా పక్కన ఉన్న టాయ్‌లెట్ బాక్సుకూడా గోదార్లో పడిపోయింది అంది

నాకు మా చెడ్డ ఒళ్ళు మండిపోయింది

"నీది పారేసుకుంటె పారేసుకున్నావుగాని... నాదెలా ఈ జిడ్డుమొహంతో అన్నా కోపంగా.

(సశేషం)

అందమైన అచ్చుపనులకు ఆర్డర్లు ఇచ్చినయెడల సకాలములో ప్రింట్ చేసి ఇవ్వబడును

ఉదయా ప్రింటర్స్
ఫోన్: 48173
సుల్తాన్ బజార్, హైద్రాబాదు

# "ద్వాదశి యోగం"

— శ్రీమతి ఓలేటి శకుంతలాదేవి

[ గత సంచిక తరువాయి ]

"యిదిగో పిల్లా నీ కదెంత ముఖ్యమో నాకు నావండ అంతే తెలుసా" అంది నూటిగా చూస్తూ.

"పోనీ మీకు కావలసింది సత్వేగా నేనిస్తాలెండి" అన్నాడు శంకర్.

"నాకయితే సబ్బు యిస్తారు గానీ మా నాయినమ్మ నెలా ఓదార్చాలి బాబూ" అన్నా నేను.

"మీ బామ్మగార్కి కూడా సదార్థి తమాలయిస్తా" అన్నారాయన.

"మీరేం డాక్టరండీ... సన్యాసిలాగా దండలన్నీ దగ్గరుంచుకున్నారేంటి" అన్నాను హాస్యంగా.

"అట్టే యింటికెళ్ళాక మా బామ్మ ఉంటుందిగా అడిగియిస్తా" అన్నారాయన సమస్య పరిష్కరించినట్లు.

వెయ్యేళ్ళు వర్ధిల్లు నాయనా. అని దీవించేసింది మా నాయినమ్మ ఆ డాక్టరు గార్కి మహానందంతో చేసి నోరు తెరిచి

లాంచీ కూనవరందగ్గిర ఆగింది.

అక్కడ అందరం దిగిపోయాము.

అక్కడ నుండి అందరం బండిమీద మోటు వెళ్ళాలి.

రెండెడ్ల బండి మాట్లాడేరు నాన్నగారు.

సామాన్లు... నాయినమ్మ ఎక్కేరందులో నాన్నగారు కూడా ఎక్కేరు.

"మీ రిద్దరూ కూడా ఎక్కండోయ్" అన్నారు నాన్నగారు.

"నాన్నగారూ ఆబండిలో కూర్చుంటే నిముష నిముషానికే మొట్టికాయలు తినాలి. కొంచెం సేపు నడుస్తా" అన్నా.

"సర్లే" అన్నారు......

బండిముందు నడుస్తోంది. ఎద్దుల మెడలో గంటలు గలగల లాడుతున్నాయి. చుట్టూరా అందమైన ప్రకృతి. బండి కిరువైపులా పచ్చటిపొలాలు. పయ్యరంగా ఊగుతున్నాయి పైరులు. పక్షులు కిలకిలరావాలు చేస్తున్నాయి. సాయం కాలం అవుతోంది. నేను డాక్టరు శంకరుగారూ మెల్లగా నడుస్తున్నాం.

"ఎంత అందంగా ఉన్నారు వనకన్యలా" అన్నారు హఠాత్తుగా.

"నీకూ ప్రేమపిచ్చిపట్టిందిరా బాబూ......అయిన వంటరిగా ఉంటే ఏవో ఆనాటని బుద్ధి ఈమగకుర్రాళ్ళకి" అనుకున్నా కానీ అందమైన కన్నె దాని అంగం ఒకఅబ్బాయి అందంలో అనే మాటేదు అలా అంటె ఎలాఉంటుంది చెప్పు ప్రతిమానాకుడాబళ్ళంటాపవోలా అయిపోయింది.

"అలా పరవశించి నడుస్తే ఎలా... మనబండి చూడండి ఎంత దూరంగా పోతోందో... అదిగో బండిలోంచిచేతులు ఊపుతున్నారు రమ్మని త్వరగారండి మిస్...అన్నారు శంకర్.

"ఉమ నా పేరు" అన్నా.

ఉమ...ఉమ... అన్నారాయన నా వైపే చూస్తూ. ఆ చూపు భరించలేక గబగబ బండిదగ్గరకు చేరేను. నా వెనకే ఆయన కూడా వచ్చేరు.

తీరా వచ్చేసరికి పెట్టేచేశా ఎన్నో దాచే నాయి, నాన్నగారి క్రిందనిలబడ్డారు బండిచక్రం ఒకగుమ్మిలో కూరుకుపోయింది. ఒకఎద్దు ఊబిలోకి దిగిపోయింది. బండివాడు మెల్లిగా ఎద్దుని ఎలాగో కష్టపడిలేపేడు. కానీ బండిచక్రంతియ్యడానికి రాలేదు

బాబూ... మీ గందరూ ఓచెయ్యి ఎయ్యండి బాబూ, బండి పైకి తీద్దాం అన్నాడు బండివాడు.

అప్పుడే సంధ్యచీకట్లు అలుముకుంటున్నాయి

అందరం నడుంబిగించి బండిని పైకి వేసాం. కాని ప్రయోజనం లేకపోయింది.

మపి పాడైంపోయినా అనరేపను సక్రెసు అయినట్లుంది డాక్టరుగారూ అన్నా నేను నవ్వుతూ.

ఎందుకంటె బండిచక్రం— శీల విరిగిపోయింది బండి నడవడం పడదు. ఎలా ఈ సామానంతా అనుకున్నా.

బాబూ ఈ ప్రాంతం అట్టే మంచిది కాదూ తలాఒకటి పట్టుకోండి... అల్లదిగో కనిపిస్తోంది మా సేర్రు... ఆ గ్రామానికి నడిచిపోదాం అన్నాడు బండివాడు.

అప్పుడు అమ్మమాటలు జ్ఞాపకం వచ్చేయి. ద్వాదశీ దగ్ధయోగం... అందులో ముగ్గురుప్రయాణం అనేమాటలు గింగురుమన్నాయి. ప్రతిమా యింకా ఊరుచేరకుండానే యిన్నిపాట్లు పడు

[తరువాయి 19 వ పుటలో]

# " ద్వాదశీ యోగం "

(6వ పుట నుండి)

తున్నాంకదా... చేరేక ఎలాఉంటుందో అనుకున్నా భయంగా.

అయినా పైకి ధైర్యంగా అందరూ బరువులు మోసుకుంటూ ట్రాం చేరాం చీకటిపడింది.

ఈ ఊరే మా పెద్దనాన్నగారిది. అందరం వాళ్ళింటికి వెళ్దాం రండి అన్నారు శంకరంగారు.

అందరూ శంకరం వెంట యింట్లోకి దారితీసాము.

మసక వెలుతుర్లో నాన్నగారు ఎదురుగా వచ్చి శంకరాన్ని అమాంతం కౌగలించుకొని రాజూ అన్నారు.

రామూ అన్నారాయన యింకా మహదానందంగా.

యిదేదో సినిమాలా ఉందే అనుకున్నా.

ఒరామయ్యా నీకింకా ఈ ఎస్టేట్లు పిచ్చి ఉద్యోగాలూ సరదా తీరలేదురా ఏమిటో ప్రయాణం... అరే మా శంకరం కూడా వచ్చేడే అన్నారు ఆశ్చర్యంగా ఆయన.

వీడు మా తమ్ముడికొడుకురా... నీకు తెలీదులే నేనే పెంచి పెద్దచేసా... ఈ ప్రాంతాలకి రమ్మనిరాసా... ఎలాగైనా పెళ్ళిచేసి కాపురం పెట్టిద్దామని ...తల్లీదండ్రీ అందరూ లేనివాడికి... అంచేత ఆధారంనాదేనా అన్నారాయన

అలాగా రాజూ... ఏమిటో ఈ తమాషా అనుకున్నా అంటూ యిద్దరూ స్నేహితులవటం మూలాన ఏవో విశేషాలన్నీ చర్చించుకుంటున్నారు.

యిదేమా అమ్మాయిఉమ బి.ఎస్.సి అని నన్ను పరిచయం చేసారు.

వాళ్ళ నాయనమ్మ మా నాయనమ్మతోడయ్యింది.

చాలా బావుందిరా అమ్మాయి అంది వాళ్ళ బామ్మగారు.

ఏరా శంకర్ ఎలాఉంది అమ్మాయి అన్నారాయన,

ఆడపిల్ల లక్షణాలన్నీ ఉన్నాయి. అన్నారాయన నవ్వుతూ నిజంగా నాకు చాలా సిగ్గేసింది సుమా అలా అంటె. నాన్నగారూ అయినా బామ్మలిద్దరూ తీవ్రంగా పెళ్ళిమాట లాడేసుకుంటున్నారు

బామ్మలిద్దరూ మంచి భోజనం తయారుచేసారు విందుచేసారు వారు మాకందరికీ.

ఒరేయ్ రాజూ ఆ ఉద్యోగం మంచిది కాదురా... పైగా నువ్వు పెద్దవాడివయిపోతున్నావు పైగా కొడుకు చేతికందేడుగా— యింక అంత శ్రమ యందేనికి— పైగా ఆ ప్రాంతం అక్షేమం చిదికాదు. నీలాంటి నిజాయితీపరులు ఉండే ప్రాంతం కాదది. నువ్వు కాకపోతే మరొకరు వెళ్తారు అక్కడికి గప్‌చుప్‌గా తిరుగుముఖం పట్టెయ్యి, వెళ్ళగానే ముహూర్తాలు పెట్టించి రాయి ఉత్తరం అన్నారాయన,

అందరూ పెళ్ళిమాటల గొడవలో ఉన్నారు.

ప్రయాణం యిలా అయిందేమిటి అనుకున్నా చందమామని చూస్తూ.

ఉమా... నీ కిష్టమేకదూ, అంటూ వెనుకనేవచ్చేరు ఉలిక్కిపడ్డా,

నీ అంగీకారం లేందే ఎలాఅన్నారు నావైపుగావచ్చి జాలిగా.

మీయిష్టంఅయితే కదా నా యిష్టానికి అన్నా నేను నా కిష్టమే అంటూ పాణిగ్రహణంచేస్తారాయన. అంతేమంటూను చందమామా తప్పుకో అన్నా. యింకేముంది కథ అయిపోయింది.

యింటికి మూడోనాడే తిరిగివచ్చే సరికి అమ్మ గాభరా పడిపోయింది. ఏమిటీసంగతని నాన్నగారిని అడిగింది

ఏముందీ ద్వాదశిదగ్గర యోగం అన్నావుకదూ... కానీ ద్వాదశీ కళ్యాణ యోగంఅని జరిగినసంగతంతా చెప్పారు

నే చెప్పలా చెల్లాయిని వీరుడు వరిస్తాడని అన్నాను అన్నయ్య నవ్వుతూ.

తొందరగా ముహూర్తాలు పెట్టించారు నాన్నగారు మీకు కావాలని శుభలేఖలు ద్వాదశినాటికి అందేలా వేసాను మీ ద్వాదశి ఫలం ఎలాఉంటుందోనని దేవుడు చేసిన రోజులన్నీ ఒక్కలాంటివే గదా. మంచీచెడ్డా ఏముంటుంది. మనుష్యుని అదృష్టంలో ఉంటుంది కనీ అని ముగించింది ఉమా శంకర్ తన ప్రణయ కథను.

అదాసంగతి అయితే పెళ్ళికాని పిల్లలందరికీ ద్వాదశినాడు జయల్దేరితే ఈ మేరేజి ప్రాబ్లం ఈజీగా సాల్వు అవుతుంది అన్నారు ప్రక్కనే నుంచోని వింటున్న శంకర్.

ఉమా మీ ప్రతిమ కూడా తక్కువ కాదులే... నీ స్నేహితురాలేగా... చూడు మన బావలేడూ... మీ అన్నయ్య... ఆమె వల్లో పడ్డానులే... యింక వచ్చేనెలలో వాళ్ళపెళ్ళికి మనం హాజరవ్వాలి అన్నాడు శంకర్.

నిజంగా నా అన్నయ్యా అని చూసింది అన్నయ్యవైపు ప్రతిమా... అన్నయ్యా ప్రేమ బాషలో మాట్లాడుకుంటున్నారు.

నిజంగా మన జీవితాల్లో ఈ రోజు సువర్ణాక్షరాలతో లిఖించుకోవాలి ప్రతిమ వదినా అని హాస్యమాడింది ఉమా శంకర్.

అవును మరి ద్వాదశీ యోగం అన్నారు లలితా సావిత్రి పకపక నవ్వుతూ.